

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 24 మే 2025 పేజీలు 8



గుట్టలను కొల్లగొట్టి రాళ్లను తీసుకెళ్తున్న వాహనాలు (ఫైల్ ఫొటో)



## జడ్చర్లలో జరుగుతున్న..
# అవినీతిపై మౌనమేల...?

- ప్రజా పాలనలో అవినీతి ఉండదు అన్నారు..?
- మున్సిపాలిటీ, పోలీస్ వ్యవస్థలో జరుగుతున్న అవినీతి పట్టదా..!

**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** సరిగ్గా ఏడాదిన్నర క్రితం సాధారణ ఎన్నికల్లో ఎమ్మెల్యే గా గెలిచిన అనిరుద్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా పాలనలో అవినీతి లేకుండా నడి పిస్తానన్ని నియోజక వర్గం ప్రజలకు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఏడాదిన్నరగా చాలా వరకు అవినీతి రహిత పాలన అందిస్తూ వస్తున్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన కొత్తలో ఆయన చేసి కొన్ని వాగ్దానాలను నెరవేర్చడంలో సఫలీకృతం అయ్యారనే చెప్పుకోవాలి. అందులో ముందుగా చెప్పుకోవలసిన విషయం ఏమిటంటే నియోజక వర్గంలో పేదల ప్లాట్లు, భూముల కబ్జాల గురించి అప్పటి వరకు జరిగిన ఆక్రమణలు ఆగిపోవడంతో ప్రజలు కొంత మేర సంతోషంగా ఉన్నారనే చెప్పుకోవాలి. కానీ ఇటీవల ఎందుకనో ఆయనకు అవినీతి పై అంతగా పట్టింపు లేకుండా పోతుందనే అనుమానాలు ప్రజల్లో కలుగక మానడం లేదు.


వర్ష కాలంలో కాలనీలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే (ఫైల్ ఫొటో)

ఇందుకు ప్రధాన కారణం జడ్చర్ల మున్సిపాలిటీ లో జరుగుతున్న వ్యవహారాలు. పట్టణంలో విచ్చల విడిగా అనుమతిలేని భవనాలు నిర్మిస్తున్న పలుమార్లు పత్రికల్లో వార్తలు వస్తున్న ఎందుకనో వాటిపై ఎమ్మెల్యే స్పందించడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఇంకా మరో దారుణం ఏంటంటే మహబూబ్ నగర్ ప్రధాన రహదారి సమీపంలో గల ఓ దర్గా వెనకాల దాదాపు 5 ఎకరాల గుట్టలను కూల్చి వేస్తున్న, సమీపంలోని మిషన్ భగీరథ ట్యాంక్ కులే ప్రమాదంలో ఉన్న అధికారులు కానీ, పాలకులు కానీ స్పందించక పోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఇక పాత బజార్ రంగనాయకుల గుట్టను కొందరు అధికార పార్టీ నాయకులు తమ ఇష్టానుసారంగా కూల్చి వేస్తూ ఈ సర్వే నెంబర్ మాది మేము లీగల్ గా చేస్తున్నామని పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఇక అన్నింటిలో కెల్లా పటిష్టంగా పని చేయవలసిన పోలీసు వ్యవస్థ పై అక్కడ జరుగుతున్న కొన్ని అవినీతి కార్యక్రమాలపై ఇటీవల కథనాలు ప్రచురితం అవడంతో ప్రజల్లో ప్రజా పాలనపై కొంత నమ్మకం సడలిందనే చెప్పాలి. మిగతా 2లో


జడ్చర్ల ఎమ్మెల్యేగా ఎన్నికైన కొత్తలో విలేకరులతో మాట్లాడుతున్న అనిరుద్ రెడ్డి (ఫైల్ ఫొటో)


రోడ్డు పై మెట్లు కట్టి, అనుమతి లేకుండా సెల్లార్ నిర్మిస్తున్న ఇల్లు

## రైస్ మిల్లులకు వచ్చిన వడ్ల లారీలను
# త్వరగా దించుకొని పంపాలి

**- మిల్లర్‌లు తాలు. దొడ్డు రకం అంటూ ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవు : జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** మిల్లుకు వచ్చిన వడ్లు త్వరగా దించుకొని లారీలు తిరిగి పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ఐ.డి.ఒ.సి సమావేశ మందిరంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్, రైస్ మిల్లర్స్ యజమానులతో వరి కొనుగోలుపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ వివరిస్తూ కొనుగోలు కేంద్రాల నుండి తూకం చేసి లారీల్లో పాటించిన వడ్లను మిల్లర్లు తాలు ఉంది, దొడ్డు రకం దించుకోము అని కారణాలతో ఆలస్యం చేయడం వల్ల లారీలు ఎక్కడికక్కడ ఆగిపోతున్నాయనీ తద్వారా రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికే వర్షాలు పడి వడ్లు మొలకెత్తిన సందర్భాలు చూస్తున్నామని అందువల్ల లారీలు మిల్లుల వద్ద ఆపుకోవడానికి వీలు లేదని హెచ్చరించారు. దొడ్డు రకం వడ్లు దించుకోము అనడానికి వీలు లేదని 60:40 శాతం సన్న రకం దొడ్డు రకం వడ్లు దించుకోవాల్సిందే అని కరాఖండిగా చెప్పారు. గత సంవత్సరం రబీ సీజన్ లో 90 వేల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేస్తే ఈసారి మూడింతలు అధికంగా వడ్లు ఉత్పత్తి అయినట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఈ సీజన్‌లో 2.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని ఇంకా మరో 60 వేల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. అందువల్ల రైస్ మిల్లర్లు సహకరించాలని, రైతులు ఇబ్బంది పడే విధంగా వేయవద్దన్నారు. ఇంకా కొంత మంది మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీలు ఇవ్వలేదని, వెంటనే బ్యాంక్ గ్యారంటీలు ఇవ్వాలని ఆదేశించారు. బ్యాంక్ గ్యారంటీఇవ్వని మిల్లర్లకు నోటీసులు జారి చేయాలని డి.యం ను ఆదేశించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. సివిల్ సప్లై జగన్మోహన్, రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులు, మిల్లు యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం పరిశీలన

**- జిల్లా గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ మండల కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయం దగ్గరలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం అర్హులైన నిరుపేద కుటుంబాలకు పక్కా ఇండ్లు నిర్మాణం కోసం ప్రభుత్వం తీసుకున్న సూచనలు నిబంధనల ప్రకారం సర్వే, వెరిఫికేషన్ చేసి అర్హులైన వారిని గుర్తించి చెక్ లిస్ట్ ప్రకారం సరి చూసుకోవాలన్నారు. ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతంగా మిగతా 2లో



# బ్యాంకర్లు నిర్దేశిత లక్ష్యం చేరుకోవాలి : కలెక్టర్ పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** బ్యాంకర్లు నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శుక్రవారం విసి హాల్లో డిసిసి సమావేశానికి చైర్మన్గా జిల్లా కలెక్టర్ , కన్వీనర్ గా లీడ్ బ్యాంక్ మేనేజర్ వ్యవహరించారు. ఈసమావేశంలోవార్షిక ప్రణాళికా సంబంధించిన 2024%-%25 మార్చి'25తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి 2514.18 కోట్లతో వృద్ధి. ఇది వార్షిక ప్రణాళికలో 76.93 శాతం మరియు మే సెగ్మెంట్ సంబందించి 153.92 కోట్లతో 61.04 శాతం ప్రగతి, మరియు ప్రదాన్యత రంగానికి 2070 కోట్లు రుణాలు మంజూరు చేయడం జరిగిందని ఎల్‌డి ఎంగ్ పేర్కొన్నారు. ఈ సమావేశలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రదాన్యత రంగాలయిన అగ్రికల్చర్, ఎమ్మెస్ ఎం ఈ రంగాలకు త్వరిత గతిన అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి నారాయణపేట జిల్లా అభివృద్ధికి తోడ్పడలని బ్యాంకులకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్బిఐ నుండి ఏజీఎం శ్రావ్య, నాబార్డ్ నుండి డిడిఎం షణ్ముఖ చారి, ఎస్బిఐ ఏజీఎం రామూర్తి, మిగతా 2లో

## అవినీతిపై మౌనమేల..?

(మొదటి పేజీ తరువాయి)



తాను కట్టుకున్న ఇంటి ముందు నిలబడిన మహిళా

మరి ముఖ్యంగా ఇటీవల మున్సిపల్ నిధుల నుంచి పట్టణంలో రోడ్డు లు వేసేందుకు నిధులు కేటాయించగా కొన్ని వార్డుల్లో ఉన్న రోడ్డు ను తీసి మరి కొత్తరోడ్ వేయడం తీవ్ర చర్చంశ నీయంగా మారింది. ఇక పట్టణంలోని నల్ల కుంట అన్యాక్రాంతం పై ఆయన స్వయంగా పరిశించి అధికారులను ఆదేశించిన వారు మాత్రం సర్వే చేసి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టడం గానీ చేయకపోగా ఇప్పటి వరకు ఎందుకు మౌనం వహిస్తున్నారో లోగుట్టు పెరుమాళ్ళకెరుక. ఇది ఇలా ఉంటే ఓ మాజీ ప్రజా ప్రతినిధి సర్వే నంబర్ 147/బి లో ఒక దళిత మహిళ కట్టుకున్న ఇంటిపై తమ పేరుమీద నంబర్ కేటాయించాలని కమిషనర్ పై ఒత్తిడి పెంచడం చూస్తే అవినీతి ఏ స్థాయిలో ఉందో వేరేగా చెప్పనక్కర్లేదు. ఇప్పటికైన ఎమ్మెల్యే కలుగ జేసుకొని పరిపాలన విధానాన్ని సరిచేస్తారా..! లేక గతంలో మాదిరిగానే వదిలేస్తారా అని వేచి చూడాల్సిందే. అవినీతి పై ఎక్కడ రాజీపడేదే లేదు, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి : ప్రజా పాలనలో ఎక్కడ అవినీతి పై రాజీ పడే ప్రసక్తే లేదు. ఎవరు అవినీతికి పాల్పడిన సహించేది లేదు. ఇటీవల మున్సిపాలిటీ లో జరుగుతున్న పలు అంశాలు నా దృష్టికి వస్తున్నాయి. వాటిపై త్వరలో సమీక్ష నిర్వహిస్తా. ఇక పోలీస్ స్టేషన్ వ్యవహారం పై జిల్లా ఎస్పీకి సిఫార్స్ చేయడం జరిగింది. అక్కడ ఏం జరుగుతుందో శాఖ పరంగా అధికారులు చూస్తారు.

## ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగుతున్నాయి, మండల కేంద్రంలో నిర్మితమవుతున్న 'ఇందిరమ్మ మోడల్ హౌస్'ను సందర్శించి, నిర్మాణ నాణ్యతను పరిశీలించారు. అందుబాటులో ఉన్న వసతులను మెరుగుపరచాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు ఇచ్చారు. ఇప్పటికే మంజూరైన ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ఇసుకను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. మండలాలో ఎంపిక చేసిన పైలట్ గ్రామాలలో గ్రౌండింగ్ పూర్తి చేసి బేస్మెంట్ వరకు నిర్మించిన లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి లక్ష రూపాయల ఆర్థిక సహాయం కూడా అందించినట్లు తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రం లోనీ గ్రంథాలయ భవనాన్ని తనిఖీ చేశారు.గ్రంథాలయంలో గదులను పరిశీలించారు.డిజిటల్ గ్రంథాలయ ఏర్పాటు గురించి అధికారులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి డిజిటల్ వనరులను అందుబాటులోకి తేవడం ద్వారా విద్యార్థులకు, రీసెర్చర్లకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చని, దీనికి అవసరమైన ప్రణాళికలు, మౌలిక సదుపాయాలపై అధికారులతో జిల్లా కలెక్టర్ చర్చించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులతో ముచ్చటించారు. వారి ప్రిపరేషన్ తీరు, ఎదుర్కొంటున్న సమస్యలు, గ్రంథాలయం నుండి వారు ఆశిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకునేందుకు, మెరుగైన వనరులను పొందేందుకు గ్రంథాలయం ఎలా ఉపయోగపడుతుందో జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కోటేశ్వర రావు, మున్సిపల్ కమిషనర్ నరేష్, లైబ్రేరియన్ పరమేశ్వరి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఊరంచుతండా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శుక్రవారం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం ముఖ్య అతిథిగా,ఎంపీడీవో జయరాం నాయక్,ఎల్హెచ్పిహెచ్ జిల్లా గౌరవ అధ్యక్షులు శంకర్ నాయక్,ఏఎంసీ డైరెక్టర్ శంకర్ నాయక్,గోపాల్ నాయక్,ఎంపీఓ భద్రూ నాయక్,లబ్ధిదారులతో కలిసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించి,ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు.ఈసందర్భంగా ఏఎంసి చైర్మన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేస్తుందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సొంతింటి కలను నెరవేర్చాలని ప్రభుత్వ ధ్యేయమన్నారు,లబ్ధిదారులు నిర్దేశిత గడువు లోపల ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యతతో కూడిన ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో జ్యోతి,కాంగ్రెస్ మండల యువత అధ్యక్షులు నీలకంఠ,దేవని ఆనంద్,కొల్లి నర్సింలు,చిర్పసత్యం,ఎరుకలి రాము,సేవ్య నాయక్,పంచాయతీ కార్యదర్శి,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మీ విద్యార్థులను చేర్పించండి

## - మీ మీ విద్యార్థుల భవిష్యత్ బాగుంటది - అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ





**అచ్చంపేట మేజర్ న్యూస్. :** అమ్రాబాద్ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత బాలుర ఉన్నత పాఠశాలలోని ప్రభుత్వ పాఠశాలలో మీ విద్యార్థులను చేర్పించాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మీ విద్యార్థులు మీ భవిష్యత్తు మార్చుకోండి అనే కార్యక్రమంలో శుక్రవారం పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి విద్యార్థుల భవిష్యత్ కు బాటలు వేయాలని, వారు కోరారు. అనంతరంఉపాధ్యాయులు,ఎమ్మెల్యే ని శాలువతో సన్మానం చేశారు.నేను చదివిన పాఠశాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ, ఉపాధ్యాయ బృందం, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మే 25 న జరిగే గ్రామ పరిపాలన అధికారుల స్క్రీనింగ్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### - జాయింట్ కలెక్టర్ ఆర్ వెంకటేశ్వర్లు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలో మే 25న జరిగే గ్రామ పరిపాలన అధికారుల స్క్రీనింగ్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు ఆదేశించారు. గ్రామ పరిపాలన అధికారులను నియమించి భూ భారతి చట్టాన్ని బలోపేతం చేసేందుకు ఇంతకు ముందు ప్రభుత్వం వివిధ శాఖలలో పునర్నియామకం చేసిన వి.ఆర్. ఒ లు, డిగ్రీ ఉత్తీర్ణత పొందిన వి.ఆర్.ఎ ల నుండి ఆసక్తి ఉన్న వారికి స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించి గ్రామ పరిపాలన అధికారులుగా నియమించనున్నారు. ఈ నేపథ్యంలో వనపర్తి జిల్లా నుండి 97 మంది వి.ఆర్. ఒ లు, వి.ఆర్. ఎ లు దరఖాస్తు చేసుకోగా వారికి మే 25న ఆదివారం వ్రాత పరీక్ష నిర్వహించనున్నారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.30 వరకు నిర్వహించే పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రంలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని నిరంతర విద్యుత్ సదుపాయం ఉండాలని ఆదేశించారు. పరీక్షలు రాసే అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు వెంట తీసుకురావడానికి వీలులేదని సూచించారు. అభ్యర్థులు ఉదయం 9:30 నుంచి 10 గంటల వరకు పరీక్షా కేంద్రంలో అనుమతించడం జరుగుతుందని 10 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైన లోపలికి అనుమతి లేదని తెలియజేశారు. టీజీపీఎస్సీ ద్వారా నిర్వహించే పోటీ పరీక్షలకు ఏ విధమైన నియమ నిబంధనలు ఉంటాయో అవే నిబంధన ప్రకారం వీఆర్వో వీఆర్ఏలకు రాత పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ ద్వారా తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎస్పి ఉమామహేశ్వర రావు, ఎ . ఒ భాను ప్రకాశ్, స్థానిక తహసిల్దార్ రమేష్ రెడ్డి, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ , మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి గ్రామానికి చేరాలి మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం పసుపుల గ్రామంలో నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరై గ్రామంలో నూతనంగా లైట్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాగురావ్ నామాజీ. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి.బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్.జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతిరెడ్డి.అధికార ప్రతినిధి నర్సన్ గౌడ్. మండల అధ్యక్షుడు మంగలి వేణుగోపాల్. పోలమోని రమేష్. వెంకటేష్. శ్రీరామ్. రాకేష్. నిఖిల్. నరేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హారతి కార్యక్రమంలో యువ నాయకురాలు డీకే స్నిగ్ధా రెడ్డి





**గద్వాల మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ సూచన మేరకు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రాజమాత అహల్య భాయ్ హోల్కర్ 300 జయంతి ఉత్సవాల సందర్భంగా ఐదవ శక్తిపీఠమైన అలంపూర్ జోగులాంబ అమ్మవారి ఆలయం,మరియు కోట గద్వాల కోటలోని చెన్నకేశవ ఆలయంలో హారతి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి యువ నాయకురాలు డీకే స్నిగ్ధా రెడ్డి. బిజెపి యువ నాయకురాలు మాట్లాడుతూ రాజమాత అహల్య భాయ్ ఒక సాధారణ కుటుంబంలో పుట్టింది. ఆమె గొప్ప శివ భక్తురాలు 1733లో అతి చిన్న వయసులో వివాహమైన ఆహల్య భాయి కి 1754లో ఓ యుద్ధంలో అహల్య భాయి భర్త మరణించడం తో చిన్న వయసులోని రాజ్యాధికారం చేపట్టి 30 ఏళ్లలో పాలలో అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తన హయాంలో పెద్ద సంఖ్యలో కోటలు దేవాలయాలు నిర్మించి పరిపాలన సమయంలో దానధర్మాలకు మారుపేరుగా నిలిచారు. మొఘలుల కాలంలో ధ్వంసమైన ఆలయాలు కాశీ, మధుర,అయోధ్య, పూరి జగన్నాథ్, కేదార్నాథ్, త్రయంబకేస్వర్ ,ఉజ్జయిని ,రామేశ్వరం,హరిద్వార్ పుణ్యక్షేత్రాలను ఆలయాలను పునర్దించి ధర్మస్థాపన చేశారు. సనాతన ధర్మం కోసం హిందూ ధర్మ కృషిచేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఈ కార్యక్రమం కన్వీనర్ రవికుమార్ ఎక్బోటే, రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ రమా సాయిబాబా, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాసు, బలిగిరి శివారెడ్డి, జిల్లా కార్యదర్శి స్వప్న పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, బిజెపి నాయకులు, నరేష్ గౌడ్ రమేష్ రాజు నర్సింలు,తదితరులు ఉన్నారు.

## బ్యాంకర్లు నిర్దేశిత లక్ష్యం చేరుకోవాలి : కలెక్టర్ పట్నాయక్

(మొదటి పేజీ తరువాయి)

టిజిబి రీజనల్ మేనేజర్ సత్యనారాయణ, యుబిఐ నుండి శ్రీ శ్రీనివాస మూర్తి, వివిధ బ్యాంకుల ప్రతినిధులు మరియు జిల్లా అధికారులు పాల్గొని వివిద సమస్యలపై చర్చించి తగు నిర్ణయలు తీసుకున్నారని ఎల్ డి ఎం విజయ్ కుమార్ తెలిపారు. వార్షిక ఋణ ప్రణాళికా 2025-26 గాను 4204.49 కోట్ల ఋణ లక్ష్యం తో ఏసీపి 2025-26 పుస్తక ఆవిస్కారణ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జరిగినది. ఇందులో రైతులకు పంట రుణాలు 2195.07, వ్యవసాయ ఇతర మౌలిక సదుపాయాలకి 1275.87, మొత్తంగా వ్యవసాయ రంగానికి 3470.93, స్వయం సహాయక సంఘాలకు సూక్ష్మ తరహా పరిశ్రమలకు 148, చిన్న తరహా పరిశ్రమలకు 162.30 అనగా మొత్తంగా ఎమ్మెస్ ఎం ఈ రంగానికి 310.30, ఇతర వ్యవసాయేతర రంగాలకు 52.24 ఋణాలు మంజూరు చేయాలని నిర్దేశించారు. అనగా మొత్తం ప్రదాన్యత రంగాలకు 3833.48 కోట్లు వరకు రుణాలు మంజూరు చేయాలని ఋణ ప్రాణాలక నిర్దేశించడం జరిగినది. రాజీవ్ యువ వికాసం ఫ్లాగ్షిప్ ప్రోగ్రాం ఉన్నందున బ్యాంక్ వాళ్ళు సహకరించలని కోరారు.

## గిరిజన శాఖలో పెండింగ్‌లో ఉన్న డైట్ బిల్ సమస్యలను పరిష్కరించాలని ఉప ముఖ్యమంత్రికి వినతి



**అచ్చంపేట మేజర్ న్యూస్:** గిరిజన సంక్షేమ శాఖలో పెండింగ్లో ఉన్న డైట్ బిల్స్ సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో బీసీ జాతీయ సంక్షేమ సంఘం మరియు రాజ్యసభ సభ్యులు ( ఏపీ) , ఆర్ కృష్ణయ్య , వారి సంఘ సభ్యులతో కలిసి ఉపముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్కని కలిసి ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న డైట్ బిల్స్ ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేయగా, తక్షణమే డిప్యూటీ సీఎం స్పందించి ఈ వారం రోజులలోపు ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో పెండింగ్లో ఉన్న అన్ని డైట్ బెల్స్ ని క్లియర్ చేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగిందని గత వారం రోజుల నుంచి ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో పెండింగ్లో ఉన్న డైట్ బిల్స్ పరిష్కారం గురించి , అనునిత్యం కృషిచేసి, ఇట్టి సమస్య పరిష్కారముకు కృషిచేసిన తెలంగాణ సెంట్రల్ హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి బి లక్ష్మణ్ కి, మరియు వారి వెన్నంటే నడిచిన ప్రాథమిక సభ్యులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## సీజనల్ వ్యాధులపై ముందస్తు చర్యలు తీసుకోవాలి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ముందస్తు చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాజశేఖర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని టీఎన్జీవో భవనంలో డివిజన్ పరిధిలోని ఆరు పీహెచ్ సి వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి కి వచ్చే గర్భిణీలకు అవగహన కల్పించాలని ఏ ఎన్ ఎమ్ లకు, ఎమ్ ఎల్ హెచ్ లకు, సూపర్ వైజర్స్ కు సూచించారు. అనంతరం జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భీమా నాయక్ మాట్లాడుతూ గ్రామాలలో కరోనా పై ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా ప్రజలకు అవగహన కల్పించాలని తెలిపారు, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డిఎంహెచ్వో పేర్కొన్నారు, ఈ సమావేశంలో ఇంచార్జి ఏ ఎం ఓ ఆర్ శ్రీనివాస్, కల్వకుర్తి సి హెచ్ ఓ శ్రీనివాస్, సబ్ యూనిట్ ఆఫీసర్ పర్వతాలు, డి పి ఎమ్ ఓ చంద్ర శేఖర్, అజాద్ తదితరులు ఉన్నారు.

## మద్దిగట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మొగులయ్య



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మద్దిగట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మొగులయ్యను ఎంపిక చేశారు.. ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశంలో అధ్యక్షునిగా మొగులయ్య ను ఎంపిక చేసినట్లు మాజీ సర్పంచ్ పుట్ట మోనీ నారాయణ మాజీ ఎంపీటీసీలు రామచంద్రయ్య గౌడ్ చాపల సత్య రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెన్నకేశవులు కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగన్న యాదవ్ కేశవులు గౌడ్ మాజీ ఉపసర్పంచ్ శివరాజు రాములు గౌడ్. నగేష్ యాదవ్ బాలయ్య జనార్ధన్ తదితరులున్నారు.. నూతనంగా అధ్యక్షుని గా ఎన్నికైన మొగులయ్య మాట్లాడుతూ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు.

## ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: ఎంపీడీవో రాఘవ



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** ఫ్రైడే డ్రై డే లో భాగంగా అచ్చుతాపూర్ గ్రామ పంచాయతీ నీ ఎంపీడీ వో రాఘవ సంద ర్శించారు. ఎంపీడీవో రాఘవ గ్రామంలో డోర్ టు డోర్ విజిట్ చేసి ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా పరిశుభ్రతను పాటించాలని సూచించారు. గ్రామ పంచాయతీ నందు గల నర్సరీని సందర్శించి మొక్కలు ఎదుగుదల సక్రమంగా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాఘవ పంచాయతీ కార్యదర్శి రమాదేవి క్షేత్ర సహాయకుడు బాలయ్య మరియు ఎంపీడబ్ల్యు వర్కర్స్ పాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాల నియంత్రణకు కఠిన చర్యలు

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి - నకిలీ పత్తి విత్తనాల నియంత్రణపై టాస్క్ పోర్స్ సమన్వయ సమావేశం




**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ అనుమతి లేని బిజి 3 నకిలీ పత్తి విత్తనాలు నియంత్రణకు పోలీస్,వ్యవసాయ శాఖ అధికారులతో ఏర్పాటుచేసిన టాస్క్ పో ర్స్ టీమ్ లు విస్తృతంగా తనిఖీ లు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఎస్.పి.డి.జానకి తో కలిసి నకిలీ విత్తనాల నియంత్రణపై వ్యవసాయ అధికారులు,పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన టాస్క్ పోర్స్ టీమ్ ల సమన్వయ సమావేశం లో కలెక్టర్ వర్షాకాలం వర్షాకాల ముందస్తు వ్యవసాయ ప్రణాళిక,నకిలీ పత్తి విత్తనాల నియంత్రణపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జూన్ నెల కంటే ముందే వర్షాలు పడుతున్నందున వ్యవసాయ పనులు మొదలు కానున్నట్లు తెలిపారు. జిల్లాలో వరి తర్వాత ఎక్కువగా పత్తి సాగు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో సుమారుగా 75 వేల ఎకరాల్లో రైతులు పత్తి సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేసినట్లు తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ అనుమతి లేని బిజి 3 నకిలీ పత్తి విత్తనాలు నియంత్రణకు కు పోలీస్,వ్యవసాయ అధికారులతో ఏర్పాటు చేసిన టాస్క్ పోర్స్ టీమ్ లు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ అనుమతి లేని బిజి 3 పత్తి విత్తనాలు నిల్వ చేయడం,అమ్మడం, విత్తడం,ఎం అర్.పి కంటే అధిక ధరకు అమ్మడం చట్ట రీత్యా నేరం అన్నారు. అటువంటి వారిపై 10 సం. ల వరకు జైలు శిక్ష,పి డి.ఆక్ట్ నమోదు తో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. నకిలీ బిజి 3 పత్తి విత్తనాల వలన భూ సారం దెబ్బ తినడమే కాక వాతావరణం కలుషితం అవుతుందని తెలిపారు. ప్రభుత్వం అందుకే వాటిపై నిషేధం విధించినట్లు తెలిపారు..నకిలీ పత్తి విత్తనాలు చే తయారు చేసిన దుస్తులు ధరిస్తే స్కిన్ క్యాన్సర్ వస్తుందని అన్నారు. నేటి నుండి నుండి 28 వరకు 16 టాస్క్ పోర్స్ టీమ్ లు జిల్లాలో 259 డీలర్ ఔట్ లెట్ లను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో గడువు తేదీ దాటిన విత్తనాలు అమ్మినా,నిల్వ ఉంచిన,అనుమతి లేని నకిలీ విత్తనాలు విక్రయించిన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటికే 1,19,000 పత్తి విత్తనాలు సరఫరా చేసినట్లు వెల్లడించారు. నాణ్యమైన ప్రభుత్వ అనుమతి గల బిజి 2 పత్తి విత్తనాలు మాత్రమే రైతులు లైసెన్స్ ఔట్ లెట్ డీలర్ ల నుండి కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. మళ్లీ జూన్ మొదటి వారం లో టాస్క్ పోర్స్ టీమ్ లతో సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. చెక్ పోస్ట్ ల్లో కూడా గట్టి నిఘా ఉంచి తనిఖీ లు నిర్వహించాలని అన్నారు. ఎస్.పి.డి.జానకి మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున నకిలీ పత్తి విత్తనాలు నియంత్రణ చేసేందుకు పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండాలని,ఎటువంటి సమాచారం ఉన్నా ముందుగా తెలిపితే పోలీస్ శాఖ నుంచి తగిన పోర్స్ పంపిస్తామని అన్నారు. గత సంవత్సరం జడ్చర్ల మండలం గోపులా పూర్ లో 151 కిలోలు,51 కిలోలు నకిలీ పత్తి విత్తనాలు పట్టుకొని రెండు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. శుక్రవారం కూడా గొపులా పూర్ లో లక్ష 50 వేల రూ.ల విలువ కలిగిన 30 కిలోలు నకిలీ పత్తి విత్తనాలు మధు సూధన్ రెడ్డి వద్ద స్వాధీనం చేసుకొని చట్ట ప్రకారం కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. 5 చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసినట్లు,డీలర్ ఔట్ లెట్ లను తనిఖీ చేస్తామని తెలిపారు. ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, అదనపు ఎస్.పి.రాములు, డి.ఎస్.పి.వేంకటేశ్వర్లు, డి.సి.అర్.బి డి.ఎస్.పి.రమణా రెడ్డి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్,సి. ఐ లు,ఎస్. ఐ.లు,వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## వైద్యులు, అధికారులు ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉండాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వైద్యులు డిపార్ట్మెంట్ ఆఫ్ హెడ్ లు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలని అప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. శుక్రవారం ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆసుపత్రి సూపర్డెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫ్ హెడ్స్ లతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రిలో డిపార్ట్మెంట్ ఆఫ్ హెడ్ లు అందుబాటులో లేకపోతే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించలేమనే విషయాన్ని గుర్తించాలని అన్నారు. ఇకనుండి బయోమెట్రిక్ తో పాటు మ్యానువల్ హాజరు రిజిస్టర్ ప్రతినెల తన వద్దకు పంపించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రి, మాత శిశు సంరక్షణ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్య శాఖలో కొత్తగా నియామకం జరిగిన తర్వాత ఎంతమంది వైద్య సిబ్బంది హాజరయ్యారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు ప్రత్యేక చొరవ తీసుకొని ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. రేడియాలజిస్టులు అందుబాటులో వచ్చినందున గర్భిణీలకు టీపా స్కానింగ్ కచ్చితంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రులలో మౌళిక సదుపాయాలపై చర్చిస్తూ రోగులకు అవసరందిన వీల్ చైర్ లు, కూర్చోడానికి బెంచిలు మరిన్ని కొనుగోలు చేసే విధంగా ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. ప్రతినెల 400 ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే విధంగా చూడాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి వైద్యం పై చర్చిస్తూ ఆపరేషన్ థియేటర్ అందుబాటులోకి వచ్చినందున జిల్లాలో కంటి పొరలతో ఇబ్బందులు పడుతున్న వారికి శస్త్ర చికిత్సల ద్వారా వైద్యం చేయాలని ఆదేశించారు. ఈ విషయమై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రచారం కల్పించాలని తెలిపారు. జిల్లాలో చెవి, ముక్కు, గొంతు నొప్పి వ్యాధులతో బాధ పడే వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ ఎన్ టి ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని టి ఎస్ ఎం ఐ డి సి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మాత శిశు వైద్య కేంద్రం వద్ద నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ ను సాధ్యమైనంతవరకు త్వరగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని వివిధ వార్డులను సందర్శించి రోగులతో వైద్య సేవల పై వివరాలు తెలుసుకున్నారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్మయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాసుపత్రి సూపర్డెంట్ రంగారావు డిపార్ట్మెంటల్ హెడ్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ మండల లోని తూడుకుర్తి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి సర్వే నంబర్ 816 లోని ప్రభుత్వ భూములను సంబంధించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎంపీడీవో, రెవెన్యూ మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,%""% తెలంగాణ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యమిస్తోంది. ఈ క్రమంలో అత్యున్నత ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ల నిర్మాణం రాష్ట్రంలోని విద్యా వ్యవస్థలో ఒక కీలక ముందడుగని, గ్రామీణ ప్రాంతాల్లో విద్యా నాణ్యతను మెరుగుపర్చేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని మెరుగైన వసతుల కల్పనకు అవసరమైన అదనపు భూములను కూడా గుర్తించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్‌లో 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులందరూ ఒకే దగ్గర విద్యనభ్యసించేందుకు విశాలమైనవాతావరణంలో ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. విద్యార్థులకు విద్యనభ్యసించేందుకు సానుకూల వాతావరణం ఉండే విధంగా, విద్యుత్, నీరు, ఆట స్థలాలు, మరియు మరుగుదొడ్ల వంటి మౌలిక వసతుల ప్రణాళిక ముందుగానే సిద్ధం చేయాలి అని జిల్లా కలెక్టర్ సూచించారు. అన్ని సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థులు ఒకే దగ్గర విద్యను అభ్యసించే విధంగా ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం అంతర్జాతీయ స్థాయి అనుగుణంగా నిర్మించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

## జర్నలిస్టులకు తెలంగాణ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు

**నాగర్కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట నియోజకవర్గంలో గల అమ్రాబాద్ మండల పరిధిలోని మున్ననూర్ ఫారెస్ట్ గెస్ట్ హౌస్‌లో ఈ నెల 29, 30 వ తేదీలలో నాగర్ కర్నూల్ జిల్లా జర్నలిస్టులకు తెలంగాణ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణాతరగతులు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణా తరగతులకు హాజరుకావడానికి ఆసక్తి గల వర్కింగ్ జర్నలిస్టులు తమ పేర్లను నాగర్ కర్నూల్ జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలోని లక్ష్మణ్,కి (8555947018 ) నేటి నుంచి ఈ నెల 27.05.2025 వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు నమోదు చేయించుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## మెరుగైన బోధనతో మంచి ఫలితాలు

### - జిల్లా రిసోర్స్ పర్సన్ నెహ్రూ ప్రసాద్



**లింగాల, మేజర్ న్యూస్:** ఉపాధ్యా యులు నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ విద్యా ర్థులకు నాణ్యమైన విద్యను బోధిం చినప్పుడే మంచి ఫలితాలు సాధించవ చ్చునని జిల్లా రిసోర్స్ పర్సన్ నెహ్రూ ప్రసాద్ అన్నారు. ఉపాధ్యాయుల నాయకత్వ లక్షణాలపై లింగాల హైస్కూల్లో ఐదు రోజుల శిక్షణ తరగతుల నాలుగో రోజు శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాబోధన పటిష్టం చేయడానికి నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన పద్ధతులను అవలంబించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేస్తూ ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమంలో భాగంగా ఇంగ్లీష్ మీడియం బోధన తప్పనిసరిగా ఉండే విధంగా చూడాలన్నారు. ఎంఈఓ బషీర్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది ప్రాథమిక విద్య అని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమ బోధకుడిగా ఎదిగితేనే విద్యార్థులు విజేతలుగా మారగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు బాల ఆంజనేయులు, సౌజన్య, ఎజాజ్ ,వెంకటేశ్వర్లు, జ్యోతి పాల్గొన్నారు.

## విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 10 తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వాసవి సేవా ట్రస్ట్ కల్వకుర్తి ఆధ్వర్యంలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులకు 5 వేలు, ద్వితీయ ర్యాంకు సాధించిన విద్యార్థులకు 3 వేలు నగదు ను ఆలయ పౌండర్ ట్రస్టీ చైర్మన్ జూలూరి రమేష్ బాబు శుక్రవారం అందజేశారు. ఈసందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ వాసవి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక అందించడం అభినందనీయమున్నారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, సేవా ట్రస్ట్ అధ్యక్షుడు దాచేపల్లి మనోహర్, ప్రధాన కార్యదర్శి దొంతు శ్రీనివాసులు, కోశాధికారి గుబ్బ ప్రభాకర్, మహాసభ మండలం సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండూరు కృష్ణయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి సంబు ముత్యాలు, తదితరులు ఉన్నారు.

## లాటరీ డిప్ పద్ధతిలో స్వీపర్ పోస్టుల ఎంపిక

### - జిల్లా అదనపు కలెక్టర్ బి. నర్సింగరావు



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాలోని వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన (3) స్వీపర్ పోస్టుల ఎంపికను లాటరీ డిప్ పద్ధతిలో ఎంపిక చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ బి. నర్సింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఐడిఓసిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సిద్దప్ప ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగరావు, జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంక, మరియు 54 దరఖాస్తుదారుల సమక్షంలో స్వీపర్ పోస్టుల నియామకం కొరకు లాటరీ పద్ధతిలో డిప్ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇందులో ఎస్సీ మహిళ యశోద (1), జనరల్ మహిళ శివమ్మ(1), జనరల్ (ఆల్) కేటగిరిలో యం.లీలావతి (1) మొత్తం ముగ్గురు(3) స్వీపర్ కం నర్సింగ్ ఆర్డర్లీ ఆయుష్ మరియు హెూమియోపతి నందు ఎంపిక చేసినట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రియాంక తెలిపారు.

# ఎరుకల జాతి ఐక్యత కోసమే అలయ్- బలయ్

- 25న చలో హైదరాబాద్ ఆత్మీయ సమ్మేళన ప్రచార సామాగ్రి విడుదల
- కుటుంబ సమేతంగా హాజరై ఎరుకల కుల ఔన్నత్యాన్ని చాటాలి
- అలయ్ బలయ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు



**లింగాల,మేజర్ న్యూస్:** రెండు తెలుగు రాష్ట్రాలలోని ఎరుకల కుల బంధువులు సంఘాలకు అతీతంగా కలిసే ఆత్మీయ సమ్మేళనం అలయ్- బలయ్ తీసుకుని జాతి ఐక్యతను చాటాలని ఎరుకల ఆలయ్- బలయ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈనెల 25 ఆదివారం నాడు హైదరాబాదులోని కర్మన్ ఘాట్ చౌరస్తా, బైరామల్ గూడ వద్దగల కొత్తకాపు యాదవరెడ్డి ఫంక్షన్ హాల్ యందు నిర్వహించే ఎరుకల అలయ్ బలయ్ కై లింగాలలో శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించి చలో హైదరాబాద్ ప్రచార సామగ్రిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రంగాలలో పనిచేస్తున్న ఏకలవ్య వారసులను ఒక చోటుకు తీసుకురావడానికి అలయ్- బలయ్ ఒక వేదికగా దోహదపడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అలయ్- బలయ్ కార్యక్రమానికి ఒక విశిష్టత ఉందని అందరినీ ఏకతాటిపై నిలపడానికి ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటామని గుర్తు చేశారు. ఎరుకల కుల అభివృద్ధి కోసం అందరూ ఏకతాటిపై నిలబడాలన్నారు. సంఘాలుగా వేరువేరుగా ఉంటూ తరతరాలుగా పోరాడుతున్న పాలకులను కదిలించలేకపోతున్నామని అందుకే ఎరుకల కుల ఉనికిని కాపాడుతూ మేమంతా ఒకటే అని సమాజానికి ఆలయ్ బలయ్ ద్వారా చాటి చెబుదామని అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే అత్యధికంగా ఎరుకల కులస్థులు నివసించే లింగాలలో కుల బంధువులను కలవడం ఆనందంగా ఉందని అన్నారు. మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల నుండి వివిధ రంగాలలో ఏకలవ్య వారసులు ప్రతిభ నైపుణ్యాలు ప్రదర్శించి ఉన్నత స్థాయికి చేరుతుండడం స్ఫూర్తిదాయకమని అన్నారు. మేధావుల సందేశాలు, విద్యావంతుల సూచనలు, ప్రతిభావంతుల సూక్తులు, కుల సంఘాల ఐక్యత, మహిళా శిరోమనుల ఆదర్శం,భవిష్యత్ తరాలకు వారసత్వ సంపదగా అందించే ఎరుకల గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలను ఉట్టిపడే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.ఆలయ్- బలయ్ కార్యక్రమానికి కుటుంబ సమేతంగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు,ఫౌండర్ సభ్యులు సిల్మర్తి శేఖర్,వెలుగు నాగర్జున, విశ్రాంత సీఐ కావేటి వెంకట్రాములు , శ్యామల, రాజు, రమేష్,శ్రీశైలం, నాగరాజు,ఉల్లంగోండ్ల రాజు, మాజీ సర్పంచ్ కోనేటి తిరుపతయ్య,పోల శ్రీనివాసులు, పూజారి వెంకటయ్య, ఇందిరమ్మ, వెంకటగిరి,ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## భాషా సంస్కృతులను ప్రతిబింబించేలా బోధనలు కొనసాగాలి -రాష్ట్రస్థాయి రిసోర్స్ పర్సన్ అనురాధ



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తరగతి గది బోధన భాష, సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ఉండాలి అంటే, విద్యార్థుల సాంస్కృతిక, భాషా నేపథ్యాలను గౌరవించి, బోధనను వారికి అర్థమయ్యే ఆసక్తికరమైన రీతిలో భాషా పండితులు బోధన తరగతులను అందించాలని భాషా పండితుల రాష్ట్ర స్థాయి రిసోర్స్ పర్సన్ అనురాధ అన్నారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న తెలుగు, హిందీ భాషా పండితుల శిక్షణా తరగతులను ఆమె సందర్శించి, శిక్షణకు హాజరైన భాషా పండితులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ మాతృభాషా పై విద్యార్థులు పట్టు సాధించేలా బోధనా పద్ధతులను ప్రతి ఉపాధ్యాయుడు విధిగా నిర్వర్తించాలన్నారు. భాషా పండితులు తమ బోధనా పద్ధతులను ఆకర్షణీయ వాతావరణం కల్పించుకోవాలని తరుగతిగది బోధనలో భాషా సంస్కృతులను ప్రతిబింబించడం ద్వారా, విద్యార్థులకు తమ సాంస్కృతిక, భాషా నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి, విభిన్న సంస్కృతులను అర్థం చేసుకోవడానికి అవకాశం లభిస్తుందని ఆమె చెప్పారు. అంతేకాకుండా, ఇది తరగతి గదిలో ఒక స్నేహపూర్వకమైన, సంక్షేమ వాతావరణాన్ని సృష్టించడంలో సహాయపడుతుందని, సూచించారు. మాతృభాషాలో విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా నూతన బోధన పద్ధతులను అనుసరించాల్సిన ఆవశ్యకతపై ప్రతి భాషా పండితుడు దృష్టిసారించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో తెలుగు, హిందీ భాషా పండితుల ఆర్పీలు కమలేకర్ నాగేశ్వరరావు సలీం యాకూబ్ అలీ షఫీ, జ్ఞానేశ్వర్ బాలయ్య శ్రీనివాసులు గౌడ్ వెంకట్ స్వామి గౌడ్, భాషా పండితుల అధ్యక్షులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్, విజయవంతంతో అచ్చంపేట పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ



**అచ్చంపేట మేజర్ న్యూస్:** పాక్ ఉగ్రవాద మూకలను మ ట్టుబెట్టేందుకు భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూరం విజయవంతం కావడంతో భారత ప్రభుత్వం నిర్ణయం మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న తిరంగా ర్యాలీ విజయవంతం చేయాలని పిలుపునివ్వడంతో నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో శుక్రవారం స్థానిక ఎస్బిఐ బ్యాంక్ నుండి ఓం చౌరస్తా (పాత బస్టాండ్) వరకు బిజెపి ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. తిరంగా ర్యాలీలో జాతీయ పతాకాన్ని చేతబట్టి భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు వేముల నరేంద్రరావు నాగర్ కర్నూల్ పార్లమెంట్ రాగి రామకృష్ణారెడ్డి,రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు మండికారి బాలాజీ, ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బల్మూరు జానకి,రాష్ట్ర సభ్యులు బీజేవైఎం అభిలాష్ రావు, పట్టణ అధ్యక్షులు గండు శ్రీనివాస్ గౌడ్, పట్టణ కార్యదర్శి రంగనేని రవి, బీజేవైఎం టౌన్ అధ్యక్షులు హిమ్రాల శివచంద్ర గౌడ్,నోముల శంకర్ గౌడ్, రాము యాదవ్ లతోపాటు వర్తక వ్యాపారులు, ప్రజాసంఘాలు హమాలీ సంఘాలు, మెకానిక్ అసోసియేషన్, వారు కారు అసోసియేషన్ వారు, ఆటో యూనియన్ వారు, యువజన సంఘాల వారు, మహిళా కమిటీ సభ్యులు దేవాలయ కమిటీ సభ్యులు, అడ్వకేట్స్, నుదుట సింధూరం పెట్టి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి

### - డీసీసీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సిరాజ్ ఖాద్రీ



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** వర్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డీసీసీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సిరాజ్ ఖాద్రీ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మైనార్టీ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముస్లిం మైనార్టీలంతా ఏకమై వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. వక్ఫ్ బోర్డు సవరలు చట్టానికి వ్యతిరేకంగా గత నెలలో జరగాల్సిన సభను అప్పటి పరిస్థితులకు అనుగుణంగా వాయిదా వేయడం జరిగిందన్నారు. ఈనెల 25వ తేదీన సాయంత్రం. 7 గంటలకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా గత జరిగే బహిరంగ సభకు ఉమ్మడి జిల్లాలోని ముస్లింలు, ప్రజాస్వామికవాదులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు సవరణకు వ్యతిరేకంగా జరిగే సభలో ముఖ్య అతిథులుగా ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షులు ఖాలెద్ సైపుల్లా, ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, కర్ణాటక కు చెందిన సీఎం ఇబ్రాహీం ఇతర మతపెద్దలు హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ మైనార్టీ విభాగం అధ్యక్షులు ఎండి. ఫయాజ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభకు ముస్లింలు, యువత భారీ ఎత్తున పాల్గొని వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా తమ నిరసన తెలపాలని కోరారు సమావేశంలో నాయకులు అజ్మత్ అలీ, ఫక్రుద్దీన్ ఖురేషి , ఖాజాపాష, అంజద్, పీర్ సాధిక్, ఫహీం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజలకు వైద్య పరీక్షలు చెయ్యండి

### - సామాజిక విప్లవకారుడు ప్రేమ్ కుమార్



**గద్వాల మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రజలకు వైద్య పరీక్షలు చెయ్యండి. ప్రేమ్ కుమార్. జిల్లాలో ఉన్నా ప్రతి గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించాలని డి ఎంహెచ్ఓ ని కలిసి వినతి పత్రం సమర్పించారు సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్. గ్రామాల్లో ప్రజలు అనారోగ్యం గురి అవుతున్నారని. వారిలో చాలా మందికి సరియైన అవగాహన లేకపోవ డం వల్ల హాస్పిటల్ కు రాకుండా తీవ్ర నష్టంకి గురి అవుతున్నారని అలాంటి వారికి స్థానిక మండల పిహెచ్‌సి ద్వారా ప్రతిగ్రామంలో వివిధ రకాలైనా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆయన కోరారు. బాలిక ల్లో రక్తహీనత. పిల్లలు పౌష్టికాహార లోపంతో జీవిస్తున్నారని. ఇటువంటి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి. వారికి తగిన మందులు పంపిణీ చేయాలని. అనారోగ్యం నుండి రక్షించుకునే సలహాలు సూచనలు చెయ్యాలని. వృద్ధులకు ఆరోగ్యం పై అవగాహన కలుగజేయాలని. ఇందుకు గాను ప్రతి మండలంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సహాయం తీసుకొని ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించాలని డిఎంహెచ్ఓ డాక్టర్ సిద్ధప్పను కలిసి వినతి పత్రం సమర్పించారు.

## బాల కేంద్రాల వల్లే సాంప్రదాయ కళలకు జీవం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** సాంప్రదాయ శాస్త్రీయ కళలకు జీవం పోస్తున్నాది బాలకేంద్రాలే అని చిన్నారులు తమకు నచ్చిన కళలు నేర్చువాలని జిల్లా విద్యాశాఖాదికారి డాక్టర్ గోవింద రాజు అన్నారు శుక్రవారం బాలకేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి కళాంశా లను ఏవిదంగా శిక్షణ ఇస్తున్నారు అని చిన్నారులను అడిగి తెలుసు కున్నారు చిన్నారులు సూపర్ నేర్పు తున్నారని డిఈవోకు తెలుపడంతో సిబ్బందిని అభినందించారు ఈకార్యక్రమంలో ప్లానింగ్ కో ఆర్డినేటర్ నాగార్జున్ రెడ్డి బాలకేంద్రం సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి సంగ నర్సింహులు వసంత్ కుమార్ జ్ఞానామృత వ్యాయామ ఉపాధ్యాయులు రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలి - బలరాం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లు వెంటనే విడుదల చేయాలని రోజు కూలి 600 రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం డిమాండ్ చేశారు. శుక్రవారం రోజు నారాయణపేట మండల పరిధిలోని అప్పిరెడ్డిపల్లి గ్రామం శివారులోని ఉపాధి పని ప్రదేశాలను పరిశీలించి వారితో మాట్లాడారు. పథకంలో కీలకంగా ఉన్న క్షేత్ర సహాయకుల వేతనాలు గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హమి పథకంలో పనిచేస్తున్న కూలీలకు ప్రమదం భీమ 10 లక్షలు కల్పించాలని ఉపాధి హామీ పథకంలో సంవత్సరంలో 200 పనీ దినాలను కల్పించాలని కోరారు. ఉపాధి హమి పథకం లో పనిచేస్తున్న కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 26న జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాకు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నరహరి పవన్ పాల్గొన్నారు.

## అమ్మపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా చిన్న గుంట ఆంజనేయులు

### - స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి - ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి





**పెద్దమందడి మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని అమ్మపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా చిన్న గుంట ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామంలో ప్రత్యేకంగా సమావేశమైన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఆంజనేయులు ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే మెగా రెడ్డి మండలంలోని ఆయా గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన గ్రామ పార్టీల అధ్యక్షులను నాయకులను కార్యకర్తలను ఆదేశించారు.. త్వరలోనే గ్రామ కార్యవర్గాన్ని ప్రకటిస్తామని నాయకులు తెలిపారు ఈ సందర్భంగా చిన్న గుంట ఆంజనేయులు మాట్లాడుతూ ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆదేశాలతో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేదలకు అందే విధంగా పనిచేస్తూనే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని.. ఆంజనేయులు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోయిని రమేష్ యాదవ్ సింగిల్ విండో డైరెక్టర్ గౌని వెంకటేశ్వర రెడ్డి మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బాలు తదితరులు ఉన్నారు.

## దేశం కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం కావాలి : పేట జిల్లా కేంద్రంలో తిరంగా ర్యాలీ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** దేశం కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం కావాలని దేశ రక్షణ ప్రథమ కర్తవ్యం గా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని బిజెపి సీనియర్ నాయకులు నాగురావ్ నామాజీ అన్నారు. మనం సైతం దేశం కోసం సైనికులకు వందనం అనే ప్రత్యేక కార్యక్రమంతో నారాయణపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం సాయంత్రం తిరంగా ర్యాలీని నిర్వహించారు. మెయిన్ చౌక్ నుంచి సత్యనారాయణ చౌరస్తా వరకు జాతీయ జెండాలు చేతబట్టి భారత్ మాతాకీ జై వందేమాతరం అంటూ పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించారు. పహాల్గం ఉగ్రదాడిని ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్ర స్థావరాలపై దాడులు చేసి భారతదేశ గొప్పతనాన్ని చాటి చెప్పిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశ రక్షణ ప్రథమ కర్తవ్యం ఇండియన్ ఆర్మీకి స్వేచ్ఛ హక్కులు కల్పించారని భారతదేశం వైపు కన్నెత్తి చూడాలంటేనే ఇతర దేశాలకు హడలెత్తించేలా చేశారన్నారు. పహల్గాం ఉగ్రవాదుల దాడుల్లో అమాయక యాత్రికులు మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పటికైనా పిఓకే భారత్ కే చెందుతుందన్నారు. జిల్లా బిజెపి అధ్యక్షులు సత్య యాదవ్, రతంగ పాండు రెడ్డి, శ్రీనివాసులు, పి వినోద్, నందు నామాజీ, రఘురామయ్య గౌడ్, సత్య రఘుపాల్, లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్, మిర్చి వెంకటయ్య, డీలర్ అశోక్, చెన్నప్ప యాదవ్, వడ్ల శ్రావణ్ కుమార్, చిన్న రఘు, సులిగెం సురేష్, ఆంజనేయులు (ఆర్మీ) తదితరులు పాల్గొన్నారు.

## జనభేరి బహిరంగ సభను విజయవంతం చేయండి : వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం... హక్కుల సాధనకై బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గారి ఆధ్వర్యంలో ఈనెల 28న వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించతలపెట్టిన “జనభేరి” బహిరంగ సభను విజయవంతం చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ విజ్ఞప్తి చేశారు.శుక్రవారం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జనభేరి బహిరంగ సభ గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, జిల్లాలోని అన్ని సమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు రాచాల యుగంధర్ గౌడ్ అని,ఇటీవల వనపర్తి జిల్లాలో చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు.వనపర్తి జిల్లాలోని అన్ని మండలాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను జనభేరి సభలో ప్రస్తావిస్తామన్నారు. అదేవిధంగా సమగ్ర కుల గణన చేపట్టి,బీసీ రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి, కేంద్రానికి పంపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జనభేరి సభలో కృతజ్ఞతలు తెలుపుతామన్నారు. జనభేరి సభలో ప్రముఖ జానపద కళాకారులు జంగిరెడ్డి మరియు జానులిరి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కావున పార్టీలు, మతాలు, కులాలకతీతంగా ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు అరవిందా చారి, వెంకటయ్య,నాగన్న, బాలకృష్ణ,నర్సింహా,రాములు, సురేష్ ,ఆశన్న, బ్రహ్మయ్య, నీరెంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించాలి -డిఇఓ రమేష్ కుమార్





**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, దీనికోసం నాణ్యమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి విద్యను అందించడమే ప్రధాన లక్ష్యం అని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ సబ్జెక్టుల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు జరుగుతున్న వృక్షంతర శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం డిఇఓ రమేష్ కుమార్ సందర్శించారు. అనంతరం డిఇఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నా, ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టి విద్యను అందరికీ అందే విధంగా కృషి చేయాలన్న నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే మార్గమని దీనికి వేరే ప్రత్యామ్నాయం లేదని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతి గదిలో వినియోగించడం, మౌలిక సైన్స్, గణిత అభివృద్ధి కార్యక్రమాన్ని కృత్రిమ మేధ ఆధారంగా అభివృద్ధి పరచటం, పాఠశాల విద్యలో నూతనంగా ప్రవేశపెట్టబడుతున్న కృత్రిమ మేధ పాఠ్యాంశాలను పిల్లలకు అందించడం అనే మూడు నూతన విషయాలతో ఈ కార్యక్రమం రూపొందించబడిందని దీనిని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ అందిపుచ్చుకొని ప్రభుత్వ పాఠశాల విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ సబ్జెక్టులలోని అంశాలపై ఉపాద్యాయులకు ఆర్ పి లు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందేందుకు ఫిజికల్ సైన్స్‌కు చెందిన ఉపాధ్యాయులు 105 మంది,బయోలాజికల్ సైన్స్‌కు చెందిన 106 మంది ఉపాధ్యాయులు మొత్తం 211 మంది ఉపాధ్యాయులు హాజరైనట్లు కోర్స్ డైరెక్టర్ శోభారాణి తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మపల్లి గ్రామ అభివృద్ధికి రూ : కోటి 32 లక్షలు మంజూరు...

**నూతన పాఠశాల భవన నిర్మాణానికి రూ : కోటి 10 లక్షలు...**

**అంగన్వాడి భవనానికి 12 లక్షలు. గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ : 20 లక్షలు మంజూరు...**

**ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామ కాంగ్రెస్ నాయకులు...**
**పెద్ద మొత్తంలో నిధులు మంజూరు కావడంపై గ్రామస్తుల హర్షం...**

పెద్దమందడి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అమ్మపల్లి గ్రామ అభివృద్ధికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక అభిమానం తో కోటి 32 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించారు.. ఇందులో కోటి పది లక్షల రూపాయలు పాఠశాల నూతన భవనం నిర్మాణానికి మంజూరు కాగా. 12 లక్షల రూపాయలు అంగన్వాడి భవన నిర్మాణానికి. మరో 20 లక్షల రూపాయలు నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అడిగిన వెంటనే ఎమ్మెల్యే స్పందించి గ్రామ అభివృద్ధికి పెద్ద ఎత్తున ఒకేసారి కోటి 32 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయడంపై గ్రామ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ బోయిని రమేష్ యాదవ్. సింగిల్ విండో డైరెక్టర్ గౌని వెంకటేశ్వర రెడ్డి. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బాలు. మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్న గుంట ఆంజనేయులు ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు భవిష్యత్తులో ఎమ్మెల్యే మెగా రెడ్డి కృషికి రుణపడి ఉంటామని మేఘా రెడ్డి వెంటే నడుస్తామని గ్రామస్తులు తెలిపారు.

## రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికలో ఆలస్యం జరుగకుండా, పారదర్శకంగా ముందుకెళ్లాలి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,

**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** యువతకు రాజీవ్ యువ వికాస పథకం ప్రయోజనాలు అందించాలని శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం, బీసీ, ఎస్సి, మైనారిటీ, ట్రైబల్ కార్పొరేషన్, అధికారులతో రాజీవ్ యువ వికాసం పథకం లబ్ది దారుల ఎంపిక ప్రక్రియ పై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ,%ౌా% నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టిందనీ, రాష్ట్ర ప్రభుత్వం యువత అభివృద్ధి కోసం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం, జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారుల ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు కలెక్టర్ తన ఛాంబర్లో అధికారులతో సమావేశం నిర్వహించి, ఎంపిక ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికలో ఆలస్యం జరుగకుండా, పారదర్శకంగా ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద ఇప్పటికే జిల్లాల్లో క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తి అయినందున రాజీవ్ యువవికాసం పథకం మంజూరు పత్రాలను జూన్ 2న లబ్ధిదారులకు అంద చేయడానికి సంబంధిత అధికారులు సమగ్ర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఫార్మసీ ఆఫీసర్స్ సంబురాలు



**నాగర్ కర్నూలు రూరల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నాగర్ కర్నూలు లో ప్రభుత్వ ఫార్మసీ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డా. రచ్చ రఘు ఫార్మసిస్ట్ నుండీ ఫార్మసీ ఆఫీసర్స్ గా గుర్తిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ కాపీలను అందించి కేక్ కట్ చేసి ఆనందంతో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డా రచ్చ రఘు మాట్లాడుతూ ఫార్మాసిస్ట్ లను ఫార్మసీ అధికారులుగా గుర్తిస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడం సంతోషమని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఫార్మసీ అధికారుల కొరత ఉన్న రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సమర్థంగా విధులు నిర్వహిస్తున్న ఫార్మసీ ఆఫీసర్స్‌కు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి %=మీ%లు డా.రవి శంకర్, డా. హనుమంతరావు, డా. అజీమ్, డా. ప్రశాంత్, జిల్లా ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.సురేష్ కుమార్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సీనియర్ ఫార్మసీ అధికారి రాణి, జిల్లా వాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ వెంకటేష్, ఫార్మసీ ఆఫీసర్స్ శివరాణి, సుశీల, గోవర్దన్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు నిర్వహించే గ్రామ పాలన అధికారుల పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

### - రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** రేపు (మే 25) న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో చైతన్య హై స్కూల్(బస్ స్టాండ్ ప్రక్కన) లో నిర్వహించనున్న గ్రామ పాలన అధికారుల పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు ఆదేశించారు. గ్రామ పాలన అధికారుల పరీక్ష నిర్వహణ పై శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరం లో గ్రామ పాలన అధికారుల పరీక్ష నిర్వహణపై డిప్యూటీ నోడల్ ఆఫీసర్, లైజన్ ఆఫీసర్, సీనియర్ మెస్సెంజర్, చీఫ్ సూపరింటెండెంట్, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు, వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ గ్రామ పాలన అధికారుల పరీక్ష ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పాలన అధికారుల పరీక్ష మే 25న ఆదివారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 01:30 గంటల వరకు చైతన్య హై స్కూల్, మహబూబ్ నగర్ నందు జరుగుతుందని, 152 మంది అభ్యర్థులు గ్రామ పాలన అధికారుల పరీక్షను చైతన్య హై స్కూల్, బస్ స్టాండ్ పక్కన, బాబు జాగ్జీవన్ రామ్ నగర్, మహబూబ్ నగర్ లో రాయనున్నట్లు వెల్లడించారు. పరీక్ష ప్రారంభానికి ఒక గంట ముందు అభ్యర్థులను పరీక్ష హాల్ లోకి అనుమతిస్తారని, ఉదయం 10 గంటల తర్వాత అభ్యర్థులకు పరీక్ష హాల్లోకి అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు అభ్యర్థులు ఒక నిమిషం ఆలస్యమైనా పరీక్ష హాల్లోకి అనుమతించ బడరని తెలిపారు. పరీక్ష ముగిసే వరకు బయటకు వెళ్లడానికి అనుమతి లేదని తెలిపారు. అభ్యర్థులు ఇటీవలి పాస్ పోర్ట్ సైజ్ కలర్ ఫోటో, గుర్తింపు కోసం పని చేయుచున్న కార్యా లయ అధికారి జారీ చేసిన ఐడెంటిటీ కార్డు, ఆధార్ కార్డ్ తీసుకురావాలి. హాల్ టికెట్ అభ్యర్థి ఫోటోపై సంబంధిత కార్యాలయ అధికారితో సంతకం చేయించుకోవాలని అభ్యర్థులు మొబైల్, సెల్యులర్ ఫోన్లు టాబ్లెట్లు, పెన్ డ్రైవ్ లు, బ్లూటూత్ పరికరాలు వంటి ఎలక్ట్రానిక్ లేదా ఇతర గాడ్జెట్ లు,. మనికట్టు గడియారాలు వాచ్ కాలిక్యులేటర్లు లాగ్ టేబుల్ లు, వాలెట్లు పర్సులు, నోట్స్ చార్టు ,వదులుగా ఉన్న సీట్లు లేదా రికార్డింగ్ పరికరాలను శరీరానికి లేదా జేబులో కట్టుకొని ఉంచుకునేవి పరీక్ష కేంద్రంలోకి తీసుకు వెళ్లేందుకు అనుమతి లేదని తెలిపారు.ముఖ్యంగా మహిళలు హ్యాండ్ బ్యాగులు, జోలాలు, పౌచులు మొదలైన వాటిని తీసుకొని పరీక్షకు రాకూడదని సూచించారు. అభ్యర్థులు విలువైన వస్తువులు లేదా వస్తువులను భద్రపరచడానికి క్లాక్ రూమ్ నిల్వ సౌకర్యం పరీక్షా కేంద్రాల్లో అందుబాటులో లేదని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష హాల్లోకి నలుపు/ నీలం బాల్ పాయింట్ పెన్నులు, హాల్ టికెట్, ప్రభుత్వం జారీచేసిన ఏదైనా గుర్తింపు కార్డు, ప్రాధాన్యంగా ఆధార్ మాత్రమే తీసుకెళ్లాలని, ఇతర రంగుల పెన్నులు నిషేధించినట్లు ఇంకా జెల్ పెన్నులు ఉపయోగించ వద్దని ఆయన తెలిపారు. అభ్యర్థులు పరీక్ష హాల్ నుండి బయటకు వెళ్లే ముందు సమాధాన బుక్ లెట్ ను ఇన్విజిలేటర్ కు అప్పగించాలని తెలిపారు ఒకవేళ అప్పగించనిచో వారి అభ్యర్థిత్వం తిరస్కరించడం తోపాటు క్రిమినల్ చర్యలకు కూడా గురవుతారని ఆయన పేర్కొన్నారు అన్ని సమాధాన బుక్లెట్లను ఇన్విజిలేటర్ సేకరించే వరకు ఏ అభ్యర్థి కూడా పరీక్ష హాల్ నుండి బయటకు వెళ్లకూడదని తెలిపారు పరీక్షల్లోని అభ్యర్థులు పరీక్ష ముగిసిన వెంటనే ఒకేసారి బయలుదేరాలని సూచించారు. పోలీస్ శాఖ పరీక్ష కేంద్రం వద్ద,స్ట్రాంగ్ రూం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. పరీక్ష రాసే అభ్యర్థులు సమయానికి చేరుకునేలా టి.జి.అర్.టి.సి అధికారులు బస్సులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఎస్.పి.డి.సి.ఎల్ అధికారులు పరీక్ష రోజున నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశించారు పరీక్ష కేంద్రం వద్ద ప్రథమ చికిత్స సౌకర్యాలు కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. పరీక్ష కేంద్రం వద్ద బి.ఎన్.ఎస్.ఎస్ సెక్షన్ 163 (144 సెక్షన్) అమలు ప్రకటిస్తూ అర్బన్ తహశీల్దార్ ఉత్తర్వులు జారీ చేయాలని, పరీక్ష కేంద్రం చుట్టూ పక్కల జిరాక్స్ కేంద్రాలు,సైబర్ కేఫ్,ఫోటో కాపీ,ప్రింటింగ్ షాప్ లు తెరవకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మే 25వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల అభ్యర్థుల సందేహాలు నివృత్తి చేసేందుకు హెల్ప్ లైన్ నెంబర్ 08542 241165 ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, ఆర్.డి.ఓ. నవీన్, మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె. కృష్ణ, మహబూబ్ నగర్ రూరల్ తహసీల్దార్ సుందర్ రాజు, డిప్యూటీ నోడల్ ఆఫీసర్ మరియు ప్రిన్సిపల్ చైతన్య హై స్కూల్ అనిరుధ్ నటరాజన్, చైతన్య హై స్కూల్ చీఫ్ సూపరింటెండెంట్ మహమ్మద్ అహ్మద్, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బోధన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి - దేవరకద్ర మండల విద్యాధికారి బలరాం





**దేవరకద్ర మేజర్‌న్యూస్:** విద్యార్థుల ప్రగతికి ఉపాధ్యాయులు తమ బోధనా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని దేవరకద్ర మండల విద్యాధికారి బలరాం అన్నారు. మహబూబ్ నగర్ లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల కోన పాలమూర్ లో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న వృత్య%శీ%తర శిక్షణ లో భాగంగా నాల్గవ రోజు శుక్రవారం శిక్షణ శిబిరం ను యం ఈ ఓ బలరాం పర్యవేక్షించి ఉపాధ్యాయులకు మార్గ నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించేందుకు తెలుగు, ఆంగ్లం ,గణితం, పరిసరాల విజ్ఞానంలో ఉపాధ్యాయులకు ఈ శిక్షణను అందిస్తున్నట్లు తెలిపారు. పాఠ్య ప్రణాళిక, విద్యా ప్రమాణాలు, బోధనా సోపానా లు, అభ్యసన ఫలితాలు, కరికులం విధానాలపై అవగాహన కలిగించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు శిక్షణను సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ పి లు శ్రీనివాస్ రెడ్డి, రాఘవేంద్ర కుమార్, నాగరాజు, తిరుపతమ్మ, రమేష్, రాఘవేందర్, శంకర్ , పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి - హెడ్ కానిస్టేబుల్ నారాయణ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మరియు సైబర్ నేరాగళ్ళ పట్ల జాగ్రత్తగా ఉండాలని, అలాగే వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని జిల్లా కేంద్రంలోనీ ఓల్డ్ బస్టాండ్ సావర్కర్ చౌరస్తాలో నారాయణపేట పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ నారాయణ మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాలపై పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని వాట్సాప్, ఫేస్బుక్‌లో వచ్చే లింకులను ఓపెన్ చేయరాదని, తక్కువ ధరకే ఆన్లైన్లో వస్తువులు దొరుకుతున్నాయని చాలామంది తెలియకుండా డబ్బులు పంపించడం జరుగుతుంది. ఆన్లైన్ రుణ యాప్స్ నుండి డౌన్లోడ్ చేసుకుని లోన్స్ తీసుకోవడం వలన వాళ్లు పెట్టే బాధలకు భరించలేక చాలామంది చనిపోవడం జరుగుతుందని, చైన్ మార్కెటింగ్ కి దూరంగా ఉండాలని, సులభంగా డబ్బులు సంపాదించాలని ఆశ ఉండరాదని, అలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండి తోటి వారికి సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. సైబర్ నేరాలు నుండి మోసపోతే వెంటనే 1930, 100 డయల్ కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు, వాహనదారులు రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని అవగాహన కల్పించారు. ప్రజలు మత్తు పదార్థాలకు బానిసలు కారాదని గంజాయి డ్రగ్స్ మద్యం, ధూమపానం మొదలైనవి వాడటం వలన మానసిక శారీరక సమస్యలతో పాటు ఆర్థిక సమస్యలు ఏర్పడి దొంగతనాలకు పాల్పడి తద్వారా అసాంఘిక కార్యకలాపాలు చేస్తూ చివరికి ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రతిరోజు యోగ, ధ్యానం చేయాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, యువకులు, ట్రాఫిక్ పోలీసులు, మొదలగు వారు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపును ప్రారంభించిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి.



**అచ్చంపేట మేజర్ న్యూస్. :** అచ్చంపేట మండలం పరిధిలోని హాజీపూర్ చౌరస్తాలో ఆంజనేయ ఆగ్రో రైతు సేవా కేంద్రాన్ని శుక్రవారం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి ప్రారంభించారు హాజీపూర్ చౌరస్తాలో కుందేలు సైదులు యాదవ్ ఫర్టిలైజర్ షాప్ ప్రారంభ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి, అధ్యక్షులు వేముల నరేందర్ రావు, నాగర్కర్నూల్ పార్లమెంటు కన్వీనర్ రాగి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ నెంబర్ మండికారి బాలాజీ, ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బలుమూరు జానకి, స్టేట్ నెంబర్ బీజేవైఎం అభిలాష్ రావు, టౌన్ అధ్యక్షులు గండు శ్రీనివాస్ గౌడ్, టౌన్ ప్రధాన కార్యదర్శి రంగినేని రవి, బీజేవైఎం టౌన్ అధ్యక్షులు సీతారాల శివచంద్ర గౌడ్, నోముల శంకర్ గౌడ్, రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాంబాబు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపి అరుణ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించిన నారాయణపేట జిల్లా విశ్వహిందూ పరిషత్ అద్యక్షుడు డాక్టర్ రాంబాబు కుటుంబ సభ్యులను శుక్రవారం ఎంపి డికె.అరుణ,బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను భార్య సురేఖ ను కూతురిని పరామర్శించి ఓదార్చారు వారికి తామంతా అండగా ఉంటామని ఆ ధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు.వారి వెంబడి బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్,జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు తదితరులు ఉన్నారు.

## గుండెపోటుతో కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు మృతి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (దామరగిద్ద) :** మండల పరిధిలోని ఉల్లిగుండం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి గ్రామానికి చెందిన పోలిస్ శ్రీనివాస్ రెడ్డి (42) గురువారం అర్ధరాత్రి సమయంలో ఇంట్లో నిద్రిస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో చికిత్స నిమిత్తం గురుమిట్కల్ ఆసుపత్రి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధరించని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కి జీవం పోసి పార్టీని బలోపేతం చేసిన నాయకుడుగా పేరు సంపాదించుకున్నాడు అనాతి కాలంలో గ్రామ అభివృద్ధి పనుల్లో చురుకుగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ కోసం అవిరాళంగా కృషి చేశారు బీద కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామ మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి మాజీ ఎంపిటిసి కిషన్ రావు ,తిరుపతి ,పుష్పల్ రెడ్డి సాయిరెడ్డి డిమాండు చేశారు మృతుని ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు

### కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండలంలోని రాయిచేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొడుగు లింగమయ్య భార్య గొడుగు ఎల్లమ్మ (45) మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకొని అచ్చంపేట గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట అనంత రెడ్డి గారు గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 10,000 వేల ఆర్థిక సహాయం చేసి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

### మామిడి పళ్ళతో శ్రీశ్రీ కన్యకాపరమేశ్వరి కి అలంకరణ



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో మామిడి పళ్ళతో అలంకరణ చేపట్టారు. శుక్రవారం సందర్భంగా అమ్మవారికి 150 కిలోల మధురమైన మామిడి పండ్ల తో అలంకరించినట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు శివ్వరేఖ, జ్యోతి, సంధ్యారాణి, శ్రీలత, స్వర్ణలత తదితర మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

### మంత్రి కోమటిరెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లీ అనిరుధ్ రెడ్డి మినిష్టర్ క్వార్టర్స్ లో ఆయనను కలిసి పుష్పగుచ్చం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తనకు రాజకీయ గురువులంటి వారని ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని కోరారు.

## పుచ్చలపల్లి సుందరయ్య గారి వర్ధంతి



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, స్వాతంత్ర సమరయోధులు, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు యోధులు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారి 40వ వర్ధంతి కార్యక్రమాన్ని ఉప్పునుంతల మండల కేంద్రంలో శుక్రవారం నాడు నిర్వహించడం జరిగింది. పుచ్చలపల్లి సుందరయ్య గారి చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ నాయక్ గారు, సిపిఎం మండల కార్యదర్శి చింతల నాగరాజు గారు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమాజ నిర్మాణమే జీవిత లక్ష్యంగా జీవితాంతం కృషి చేసిన మహానేత, ప్రజా శ్రేయసే కర్తవ్యంగా నడిచిన నిరాడంబర నిబద్ధనేత, వీర తెలంగాణ సాయుధ రహితంగా పోరాటానికి సుందరయ్య గారు నాయకత్వం వహించాడు. తన జీవితం ప్రజాసేవకే అంకితమని బిడ్డలను కూడా కనకుండా కడదాక ప్రజాసేవకు అంకితమైన గొప్ప మహనీయులు. పార్లమెంటు తొలి ప్రతిపక్ష నాయకుడిగా, పార్లమెంటుకు అసెంబ్లీ సమావేశాలకు సైకిల్ పై వెళ్లిన గొప్ప మహనీయుడు కామ్రేడ్ సుందరయ్య గారు అని వారన్నారు. ఆనాడు గ్రామాల్లో కుల వివక్ష, అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలపై పోరాటం చేశారు. వ్యవసాయ కార్మికులకు అండగా నిలబడ్డాడు. ఆ మహనీయుని ఆదర్శంగా తీసుకొని ప్రజల్లోకి వెళ్లి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కంచ హుస్సేన్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని హొటల్ ఆకర్ష్ గ్రాండ్, జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనదారుడిని ఓ భారీ లారీ ఢీకొనడంతో మిడ్జిల్ వాసి,ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు.జడ్చర్ల నుండి షాద్ నగర్ వైపు వెళ్తున్న రహదారిపై ముందుగా వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు.మామిడి పండ్లు అమ్ముతుండడం వలనప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.ప్రమాద స్థలానికి స్థానిక పోలీసులు చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## దొంగల హాలాచాల్ భద్రత కరువైనా ముంపు గ్రామం



**రేవల్లి మేజర్ న్యూస్ :** రక్షణ లేక, భద్రత కొరవడి ముంపు గ్రామమైన పాత బండరాయిపాకుల గ్రామంలో దొంగల బెడద ఎక్కువైంది, గ్రామంలో ఎవరు లేని సమయంలో అక్కడ ఉన్న ఇండ్ల కొంపౌండ్ గేట్లు, ఇల్లు తాళాలు, సామాన్లు పగలగొట్టి దొంగలు దోచుకోబోతున్నరు.గ్రామానికి చెందిన సుకుమార్ రెడ్డి కి ఉన్నటువంటి ఇంటి గేట్ గత మంగళవారం రోజు ఉన్నది. తాజా గా ఇప్పుడు ఇంటి గేట్ ను , ఇల్లు తాళం పగలకొట్టి ఇంట్లో ఉన్న కొంత సామాన్లు దొంగతనం చేశారని, బాధితుడు సుకుమార్ రెడ్డి తెలిపాడు. దీనిపై స్థానిక రేవల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానని, పోలీస్ సిబ్బంది తగు చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలనీ కోరుతున్నాని సుకుమార్ రెడ్డి చెప్పారు.

### సబ్సిడీపై అందుబాటులో జీలుగ, జనుము విత్తనాలు: వ్యవసాయ అధికారి కురుమయ్య



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వ్యవసాయ శాఖ ద్వారా 50% సబ్సిడీపై జీలుగ మరియు జనుము విత్తనాలు వనపర్తి మరియు నాగవరం సింగిల్ విండో కార్యాలయం నందు అందుబాటులో ఉన్నాయని వనపర్తి మండల వ్యవసాయ అధికారి కురుమయ్య తెలిపారు. 1.జీలుగ విత్తనాలు 30 కిలోల బస్తా పూర్తి ధర రూ.4275.00 కాగ సబ్సిడీ రూ.2137.50 రూ. పోనూ రైతు రూ.2137.50 చెల్లించాల్సి ఉంటుందన్నారు. 2.జనుము విత్తనాలు 40 కిలోల బస్తా పూర్తి ధర రూ.5020.00 కాగ సబ్సిడీ రూ.2510.00 రూ. పోనూ రైతు 2510.00 రూ. చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. జనుము మరియు జీలుగ కావలసిన రైతులు ఆయా గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

## తూకం చేసిన వడ్లను వెంటనే సకాలంలో మిల్లులకు చేర్చాలి : అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** తాలు గడ్డి లేని వడ్లను తూకం చేసిన వెంటనే మిల్లులకు సకాలంలో తరలించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు ఆదేశించారు శుక్రవారం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశానుసారం శుక్రవారం మండల కేంద్రంలో ఐకెపి సింగిల్ విండో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాలు గడ్డి లేని ధాన్యాన్ని నిబంధనల ప్రకారం ఉన్న వాటిని కొనుగోలు చేసి వెంటనే మిల్లులకు తరలించాలని ధాన్యాన్ని వర్షాలు నుండి రక్షించడానికి టార్ఫిన్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు డిఫాల్ట్ ఉన్న మిల్లులు దగ్గర ఉన్న గోదాంలను తెలంగాణ రిక్విజేషన్ ఆఫ్ బిల్డర్స్ 1954(11/1954) ప్రకారం ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఎవరికైతే మిల్లుల వారికి గోదాములు అవసరమో వారికి అప్పగించడం జరుగుతుందని ఆయన తెలిపారు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు గోపాలపేట ఏదుల ఏదుట్ల చెన్నారం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు మొత్తం 431 కొనుగోలు కేంద్రా లు ఏర్పాటు చేయగా వాటిలో 220 సన్నరకం కొనుగోలు కేంద్రాలు 217 దొడ్డు రకం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.

## అనుమతులను నిర్దేశిత గడువులోగా మంజూరు చేయాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** అనుమతులు గడువులోపు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిక్తె పట్నాయక్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ టి.జి. ఐపాస్ ద్వారాపరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుండి మంజూ రు చేయవలసిన అనుమతు లను నిబంధనల మేరకు నిర్దేశిత గడువులోగా మంజూ రు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ విసి హాల్లో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశానికి హాజరై ఆమె మాట్లాడారు. ఎస్సీ 9, ఎస్ టి 6, పీహెచ్సీ 1 లకు పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు డిఐపిసి కమిటీ లో ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎం భరత్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్, ఏఈ వెంకటకృష్ణారెడ్డి, లేబర్ శాఖ తరపున తిలక్, డి ఎఫ్ ఓ సురేష్ రెడ్డి, అసిస్టెంట్ హైడ్రాలజిస్ట్ నరేష్, ఈ ఈ సురేష్ బాబు, యన్.యోగేంధర్ ఫ్యాక్టరీస్, కిరణ్ కుమార్, రోహిన్, సయ్యద్ జహీర్ ,రామ్ జి సబ్ రిజిస్టర్, జి. మేఘ గాంధీ ఆర్.టి.ఓ. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలుర ఉన్నత పాఠశాల అదనపు గదులకు భూమి పూజ నిర్వహించిన ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి శుక్రవారం పిఏసి సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ భూమి పూజా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల ఎంఈఓ, ఉపాధ్యాయ బృందం, పాల్గొన్నారు.

## ఉత్తీర్ణులైన లా కళాశాల విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎస్ డి ఎం లా కాలేజీ విద్యార్థులను శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సన్మానించారు. ఇటీవల విడుదలైన మొదటి సంవత్సరం, మూడవ సంవత్సరం ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన 22 మంది విద్యార్థులను శుక్రవారం ఎమ్మెల్యే కలెక్టర్ కార్యాలయంలో వారిని శాలువాలు, మెడల్ లతో సన్మానించి అభినందించారు పాలమూరు యూనివర్సిటీ పరిధిలో వచ్చే ఈ లా కాలేజీకి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే వారికి సూచించారు.

## నాలుగవ రోజుకు చేరిన ఉపాధ్యాయుల శిక్షణ



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ నాలుగవ రోజుకు చేరుకుంది. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో కోర్సు డైరెక్టర్ ఇమ్మానియేల్ ఆధ్వర్యంలో. బయోలాజికల్ సైన్స్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పై ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నారు. కోర్స్ డైరెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో 155 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తుండగా 140 మంది హాజరవుతున్నారని మిగతావారు వివిధ కారణాలచే రాలేదని తెలిపారు. డిఆర్పీలు రవి కిరణ్, వీరన్న, రవిశంకర్ ఆధ్వర్యంలో బయోలాజికల్ సైన్స్ లో ఆరు నుండి పదవ తరగతి వరకు బోధించాల్సిన అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. అలాగే విద్యార్థులు ఫిజికల్ ఎడ్యుకేషన్ పై వారి శరీర దృఢత్వం, ఆరోగ్యం తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని ఆయన తెలిపారు.

## డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనార్థాలపై అవగాహన కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మిని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన డ్రగ్స్, మత్తు పదార్థాల నియంత్రణ పై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ యాంటీ డ్రగ్ కమిటీ పాఠశాలలు, కళాశాలు, మెడికల్ కాలేజీలలో ఎవరైనా డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగం, రవాణా ఉంటే వారిని గుర్తించాలని. పాఠశాలలు, కళాశాలలు, మెడికల్ కాలేజీలలో మత్తు పదార్థాల నియంత్రణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. గంజాయి సాగు చేయకుండా ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోవాలని సూచించారు. అటవీ ప్రాంతంలో గంజాయి సాగు చేస్తున్నారో నిఘా ఉంచాలని అటవీ శాఖ అధికారికి సూచించారు. పోలీస్ శాఖ మాదక ద్రవ్యాల రవాణా, వినియోగం పై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, పాన్ షాప్ లపై దృష్టి పెట్టాలని అన్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ తనిఖీ లు నిర్వహించాలని ఆదేశించారు. మత్తు పదార్థాల బారిన పడిన వారు ఎంత మంది హాస్పిటల్, మెడికల్ కాలేజీ లకు ట్రీట్మెంట్ కోసం వచ్చారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇండస్ట్రియల్ ఏరియాలు, మైగ్రేటెడ్ వర్కర్లను, ఆటో డ్రైవర్స్ పై నిఘా ఉంచాలని. పాఠశాలలు, కళాశాలలు, మెడికల్ కాలేజీలు, పబ్లిక్ ఉండే ప్రాంతంలో మత్తు పదార్థాల పై పోస్టర్లను ఏర్పాటు చేయాలని. జిల్లాలో కొన్ని రోజుల క్రితం మహబూబ్ నగర్ టౌన్, మోతీనగర్, జడ్చర్ల ప్రాంతాలలో గంజాయి దొరికినట్లు ఎక్సైజ్ శాఖ అధికారి తెలిపారు. ఈ సమావేశం లో ఎస్పీ జానకి, అదనపు ఎస్.పి. రాములు, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ, అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, డీఎస్పీ వెంకటేశ్వర్లు, సి.ఎం.ఓ. బాలు యాదవ్, ప్రభుత్వ, ప్రైవేటు కలశాలల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం విధిగా డ్రైడేను పాటించాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పరిసరాల్లో దోమలు ప్రబలకుండా ప్రతి శుక్రవారం డ్రైడే పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం ఉదయం వనపర్తి పట్టణంలోని నాగవరం 5,10వ వార్డులో మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా నిర్వహించిన డ్రై డే – ఫ్రైడే కార్యక్రమాలను పరిశీలించారు. వర్షపు నీరు కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, పడేసిన సీసా మూతలలో నిలిచిన నీటిలో డెంగ్యూ దోమలు గుడ్లు పెట్టి పెరుగుతాయని అందువల్ల ఇళ్ల పై కప్పు, పరిసరాల్లో ఎక్కడా నిలువ నీరు ఉండకుండా పాటు శుక్రవారం ప్రజలు వారి ఇళ్లలో నీరు పారబోసే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఇళ్లల్లో ఎవరికైనా జ్వరం, జలుబు, గొంతునొప్పి వంటి అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వైద్య ఆరోగ్య పరీక్షలు చేయించాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. మరో వారం రోజుల్లో వర్షాకాలం ప్రారంభం అవుతుందని, దోమల వల్ల వచ్చే వ్యాధుల పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. డెంగీ, మలేరియా, చికెన్ గునియా వంటి ప్రాణాంతక వ్యాధులు దోమల వల్ల వస్తుందని అందువల్ల దోమల నివారణకై ప్రత్యేక చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ స్వయంగా ఇల్లిల్లు తిరుగుతూ పారిశుధ్యాన్ని పరిశీలించారు. దోమల నివారకు తీసుకోవాల్సిన చర్యల పై ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించారా అని ఆరా తీశారు.మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాయినాథ్ రెడ్డి డాక్టర్ పరిమళ ఆశ వర్కర్లు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



**గద్వాల మేజర్ న్యూస్:** రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులను ఆదేశించారు. ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఎరువులు,విత్తనాల జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు సకాలంలో అందించడమే ప్రధాన లక్ష్యమని అన్నారు.టాస్క్ ఫోర్స్ టీంలు తమ పరిధిలోని విత్తనాల విక్రయ షాపులను తరచూ తనిఖీ చేయాలని ఆదేశించారు.నకిలీ విత్తనాలు జిల్లాలోకి రాకుండా అడ్డుకునేందుకు సరిహద్దు చెక్‌పోస్టుల్లో విస్తృత తనిఖీలు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.నకిలీ విత్తనాలు అమ్ముతున్న వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని తెలిపారు.రైతులు మోసపోకుండా అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ధ్రువీకరించిన విత్తనాలు మాత్రమే కొనుగోలు చేసేలా చూడాలని సూచించారు.డిఏపీ,కాంప్లెక్స్ ఎరువుల ప్రస్తుత స్టాక్, అవసరమైన పరిమాణాన్ని మండలాల వారీగా పూర్తి జాబితాను వెంటనే సమర్పించాలని ఆదేశించారు.గ్రీన్ మెన్యూర్,ఎరువుల అవసరం ఉంటే, సంబంధిత వివరాలను తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.వ్యవసాయ శాఖాధికారులు రైతులకు అన్ని వేళలా అందుబాటులో ఉండి అవసరమైన సలహాలు, సూచనలు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,డిఎస్పీ మొగలయ్య, వ్యవసాయ అధికారి సక్రియ నాయక్,ఏడీఏ సంగీత లక్ష్మి, మండల వ్యవసాయాధికారులు, పోలీసు అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ డీకే అరుణకు కేంద్రం కీలక బాధ్యతలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కన్సల్టేటివ్ కమిటీ తెలంగాణ చైర్ పర్సన్ గా మహబూబ్నగర్ బిజెపి ఎంపీ డీకే అరుణమ్మ ను శుక్రవారం నియమిస్తూ కేంద్రం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ మేరకు కృష్ణ మండల బిజెపి అధ్యక్షులు నల్లే నర్సప్ప,పలువురు బీజేపీ నాయకులు మహబూబ్నగర్ లో అరుణమ్మ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆనంతరం శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ సభ్యులు కనకరాజు,మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప, బీజేపీ నాయకులు కర్నే స్వామి, బలరాం రెడ్డి, జయనంద్ రెడ్డి , తిమ్మప్ప రసత్తన్న, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
వనపర్తి జిల్లా :
పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం, ఏదుల, కొత్తకోట రూరల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9948271112